పత్రికాప్రకటన కాకినాడ, 4.6.2018

ఈ అమ్మ పేరు సింగం రాఘువమ్మ

కాకినాడలోని ట్రెజరీ కాలనీకి చెందిన ఈమె వయస్సు 88 సంవత్సరాలు.

2017 నవ నిర్మాణ దీక్ష ముగింపు సమయంలో రాఘువమ్మ వేదికపైకి వెళ్లారు. " ఒక పాట పాడతాను " అన్నారు. నిర్మాహకులు పాడమన్నారు. ' నారా చంద్రబాబూ ... నిన్ను చూడాలని ఉంది. గోడల మీద గుండెల మీద చూశాను. అయినా నా కడుపు నిండలేదు. కళ్లు నిండలేదు. నెలకు రెండొందలు పింఛన్ పోయి .... వెయ్యి రూపాయలు చేశావు. మాబోటివాళ్లకు పెద్దకొడుకయ్యావు. నీ తల్లికే నీవు కొడుకవి కాదయ్యా ... అంటూ తన పాట ద్వారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. " చంద్రబాబును దగ్గరగా చూడాలని ఇక్కడికి వచ్చాను " అన్నారామె. కలెక్టర్ రాఘువమ్మను చంద్రబాబు వద్దకు తీసుకెళ్లారు. లేచి నిల్చొన్న చంద్రబాబును చూస్తూ ఆయన చేతులను పట్టుకుని నువ్వు నా పెద్దకొడుకువు అంది. చలించిన చంద్రబాబు ఆమెను అక్కున చేర్చుకున్నారు. ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రాఘువమ్మకు రూ. లక్ష నగదు ఇమ్మని, సొంతిల్లు మంజూరు చేయమని కలెక్టరును ఆదేశించారు.

సింగం రాఘువమ్మకు రూ.లక్ష నజరాన ః-

2017 నవ నిర్మాణ దీక్ష కార్యక్రమంలో భాగంగా కాకినాడ ఆనంద భారతి గ్రౌండ్స్ లో జరిగిన మహాసంకల్పంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పేదల ప్రజల అభ్యున్నతికి అమలు చేస్తున్న పథకాలపై సింగం రాఘువమ్మ అనే వృద్ధురాలు పాడిన పాటను అభినందిస్తూ ముఖ్యమంత్రి ఆమెకు ప్రకటించిన లక్ష రూపాయల నజరాన చెక్కు రూపంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు సోమవారం నాడు ఎన్‌టిఆర్ నగరంలో జరిగిన నవ నిర్మాణ దీక్షలో అందజేసారు. ఈమె తన పాటలో ముఖ్యమంత్రి అనేక కుటుంబాలలో పెద్ద కొడుకుగా తమను ఆదుకుంటున్నారని దీని మూలంగా అనేక పేద కుటుంబాలు సంతోషంగా వున్నాయని ఆమె తన స్వీయకవిత ద్వారా పాడిన పాటపై ముఖ్యమంత్రి ఆమెను అభినందించారు. ఈ చెక్కు పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ సుంకర పావని, సిటీ ఎంఎల్ఏ వనమాడి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)